# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 67 పేజీలు - 6 గురువారం 30 జనవరి 2025


## గద్వాల జిల్లాలో మంటల్లో కాలిపోయిన 10 క్వింటాళ్ల మిర్చి



**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల :** ఆరుగాలం కష్టపడి అప్పు చేసి పండించిన పంట రైతు కండ్లముందే కాలిపోయింది. పంట చేతికొస్తే కష్టాలు తీరుతాయని నమ్మిన ఆ రైతు కంట్లో చివరికి కన్నీరే మిగిలింది. గుర్తు తెలియని దండగుల దుశ్చర్యతో రైతు కుటుంబం భోరున విలపించింది. దుండగులు నిప్పు పెట్టడంతో 10 క్వింటాళ్ల మిర్చి అగ్నికి ఆహుతయ్యింది. ఈ విషాదకర సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం తొత్తినోని దొడ్డి గ్రామంలో చోటు చేసుకుంది.

# కుంభమేళాలో తొక్కిసలాట

## 20 చేరిన మరణాలు

### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు



PTI

- త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట
- 100 మందికి పైగా గాయాలు
- మోనీ అమావాస్య సందర్భంగా
- 10 కోట్ల మంది భక్తుల రాక
- రద్దీ కారణంగా బారికేడ్ల విరగడంతో ప్రమాదం
- స్పందించిన ముఖ్యమంత్రి యోగి అదిత్యనాధ్
- త్రివేణి సంగమ ఘాట్ లో స్నానాలు నిషేధం
- ఇతర ఘాటలకు భక్తుల మళ్లింపు
- ఇప్పటికే 8 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రధాని, రాష్ట్రపతి ఘటనపై దిగ్భాంతి
- ప్రయోగ రాజ్ కు రైళ్లు, బస్సు సర్వీస్ లు రద్దు



**ప్రయోగరాజ్ :** -ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా లో అపశృతి చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20మంది భక్తులు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని మూడో అమృత స్నానం కోసం పెద్ద సంఖ్యలో ప్రయాగ్రాజ్ కు భక్తులు తరలిరావడంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో సెక్టార్-2లోని భక్తుల తాకిడికి బారికేడ్లు విరిగి భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 20 మంది మృతిచెందగా .. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన సిబ్బంది.. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే త్రివేణి సంగమం ఘాట్ ను మూసివేశారు. ఈ ఘాట్ కు భక్తులు రావద్దని, ఇతర ఘాట్ లలో పుణ్య స్నానాలు ఆచరించాలని మైకులలో ప్రచారం చేశారు.

మిగతా 2లో



## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ...

- ఇస్రో వందో ప్రయోగం జీఎస్ఎల్‌వీ-ఎస్15విజయవంతం..
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్‌వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2లో

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు
- తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు



2లో

## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసర్తత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది.

వివరాలు 2లో

## ఇస్రో వందో రాకెట్ ప్రయోగం



### దేశానికి గొప్ప విజయం : హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** ఇస్రో వందో ప్రయోగం విజయవంతంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో వందో రాకెట్ ప్రయోగం భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసించారు. జీఎస్ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్.. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎన్వీఎస్-02 ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ అని.. దీంతో మన సైంటిస్టుల ప్రతిభ అని పేర్కొన్నారు. దేశానికి గర్వకారణమైన రోజు ఇవాళ అని హరీశ్‌రావు ప్రశంసించారు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు(నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01

వివరాలు 2లో

## మొదటి విడతలో 72వేల ఇందిరమ్మ ఇళ్లు

### - వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్న మంత్రి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

వివరాలు 2లో

## అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

### - సిఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** రాష్ట్రం లో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్రవ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు.'40 లక్షల కొత్త రేషన్

వివరాలు 2లో

## కుంభమేళా ఘటనపై సీఎం దిగ్భ్రాంతి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడినవారికి సరైన వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు.

## ఇస్రో వందో రాకెట్ ప్రయోగం

(మొదటి పేజీ తరువాయి)

ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగన తల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

## అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరి కి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం.ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీ తనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి‘ అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## వరంగల్‌లో కలకలం రేపుతున్న ఉగ్రవాదుల కదలికలు

**తొలి అక్షరం/వరంగల్,జనవరి29:** వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**తొలి అక్షరం/పెద్దపల్లి,జనవరి29:** పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద కారు కల్వర్టును ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 9 మందిలో ఇద్దరు స్పాట్ లోనే చనిపోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరి చనిపోయారు. దీంతో మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. మహదేవపూర్ అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. 353 నేషనల్ హైవేపై అదుపుతప్పి మైలురాయిని బైక్ కొట్టింది. ఒకరికి తీవ్రగాయలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించారు.

## త్రిషకు కల్వకంట్ల కవిత అభినందనలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమిలిని (42 బంతుల్లో 51, 9 ఫోర్లు) మెరవడంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే.



# మహా కుంభమేళాలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ఇది ఇలా ఉంటే . ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో సంగం ఒడ్డున జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగం, అఖారా మార్గ్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉందని తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఎక్కడ ఉన్నా అక్కడే స్నానం చేయొచ్చని, ప్రత్యేకంగా త్రివేణి సంగమం వద్దకే రావాల్సిన అవసరం లేదని సీఎం యోగి తెలిపారు.

### ఏకంగా 8 కోటి పుణ్య స్నానాలు..

మీడియాతో మాట్లాడిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మహాకుంభం మేళాలో నిన్న ఒక్కరోజే 5.5 కోట్ల మంది పవిత్ర స్నానం చేశారని వెల్లడించారు అలాగే మోనీ అమావాస్య సందర్భంగా సుమారు 10 కోట్ల మంది భక్తులు రానుండటంతో రద్దీ వల్ల సంగం వద్ద ఒత్తిడి పెరిగిందని చెప్పారు. పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, భక్తుల భద్రత కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బుధవారం ఉదయం అఖారా మార్గ్‌లోని బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన భక్తుల కారణంగా తొక్కిసలాట జరిగిందని సీఎం యోగి వివరించారు. ఈ ఘటనలో కొందరు భక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. స్థానిక పరిపాలనా అధికారులు భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారని చెప్పారు. ఇక నేటి ఉదయానికే వివిధ ఘాట్ లలో సుమారు ఎనిమిది కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారన్నారు.
ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాటతో అఖాడా పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానాలు ఆచరించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పరిషత్ అధ్యక్షుడు రవింద్ర పూరి వెల్లడించారు. వసంత పంచమి రోజున స్నానానికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాగసాధువులు, అఖడాలు తమ తమ గుడారాలలోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ఈ సంఘటన జరిగినందుకు మేము బాధపడుతున్నాము. వేలాది మంది భక్తులు మా వెంట ఉన్నారు%ౌ% ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు స్నానంలో అఖాడా పరిషత్ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. ప్రజలకు నా విజ్ఞప్తి, ఈ రోజు కాకుండా వసంత పంచమి రోజు స్నానానికి రావాలి" అని పూరి చెప్పారు.

### రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, ఈ ఘటన కలచివేసిందని, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళా లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాని ట్వీట్ చేశారు.

### నిర్వహణ లోపంతోనే తొక్కిసలాట:రాహుల్ గాంధీ

ఈ ఘటన పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందజేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. నిర్వహణ లోపలే దీనికి కారణమని రాహుల్ గాంధీ, ఖర్గే వ్యాఖ్యానించారు. అమృత్ స్నాన్ చేయడానికి దేశం నలుమూలల నుంచి కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. సామాన్య భక్తుల కంటే వీఐపీల సేవలో అధికారులు తరించారని విమర్శించారు. మహా కుంభమేళా ముగియడానికి ఇంకా చాలా సమయం ఉందని, అమృత్ స్నాన ఘడియలు, తేదీలు ఇంకా ఉన్నాయని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. వీఐపీ కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాలని, సామాన్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షతగాత్రులకు వీలైనంత సహాయం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ప్రత్యక రైళ్లు.. బస్సులు రద్దు


మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళా లో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట తో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారుల నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాటు భక్తులు వస్తున్న వాహనాలు, బస్సులను ప్రయాగ్జ్ సరిహద్దుల్లో 24 గంటల పాటు నిలిపివేశామన్నారు జిల్లా మేజిస్ట్రేట్ దినేష్ చంద్ర పేర్కొన్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇప్పటికే పది కోట్ల మంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తుండడంతో 24 గంటల పాటు ఇతరులను అనుమతించట్లేదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇతర ప్రాంతాల నుంచి ప్రయాగ్ కు వస్తున్న రైలు సర్వీస్ లను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు అయితే ప్రయోగలో రద్దీ దృష్ట్యా దీన్ దయాళ్ స్టేషన్ లోనే నిలిపివేస్తున్నామన్నారు.. ఇక్కడ పరిస్థితి చక్కబడిన తర్వాతే రైళ్లను ప్రయోగకు నడుపుతామన్నారు.. ఇక తిరుగు ప్రయాణం కోసం ప్రయాగ్రాజ్ నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా దాదాపు 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశామన్నారు. రైల్వేస్టేషన్లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు.

## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి



**తొలి అక్షరం/తిరుపతి,జనవరి 29:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎస్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

## మొదటి విడతలో 72వేల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మొదటి విడతలో మంజూరైన 72 వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులను ఎక్కడి నుంచైనా నిరంతరం పర్యవేక్షించడానికి ఏఐని వినియోగించాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేసినట్లు మంత్రి వివరించారు. మొబైల్ యాప్ సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో సరిపోల్చి.. అనర్హులను గుర్తించాలని అధికారులకు సూచించారు. లబ్దిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో పల్లెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

## కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేశారు

- ఎక్స్ వేదికగా జానిమాస్టర్ ట్వీట్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** టాలీవుడ్ టాప్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారారు. జూనియర్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టై.. బెయిల్‌పై బయటకొచ్చిన ఆయన.. తాజాగా సంచలన ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు సెన్సేషనల్‌గా మారింది. సోషల్ మీడియాలో పోస్ట్ ఎవరిని ఉద్దేశించి చేశారు.. ఆయన అంతలా రియాక్ట్ అవడానికి కారణం ఏంటి ఈ కథనంలో తెలుసుకుందాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న జానీ మాస్టర్.. కొన్నాళ్లు జైలు జీవితం గడిపారు. ఆ తరువాత బెయిల్‌పై బయటకొచ్చారు. కానీ, ఈ వ్యవహారంతో జానీ మాస్టర్ స్టార్ డమ్ మొత్తం కొలాప్స్ అయిపోయింది. బాధిత యువతి 'మా' అసోసియేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో.. 'మా' అసోసియేషన్ ఆయనపై చర్యలు తీసుకుంది. డ్యాన్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్‌ని తొలగించింది. ఆ తరువాత నేషనల్ అవార్డ్ సైతం వెనక్కి తీసుకున్నారు. అయితే, జానీ మాస్టర్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన క్రమంలో మా అసోసియేషన్ కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలపై జానీ మాస్టర్ కోర్టును ఆశ్రయించారు. ఇక్కడ కూడా జానీ మాస్టర్‌కు ఎదురు దెబ్బ తగిలింది. పిటిషన్‌ను కొట్టేసింది. ఈ క్రమంలో సినీ పరిశ్రమకు చెందిన పలువురు కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేస్తున్నారంటూ జానీ మాస్టర్ రియాక్ట్ అయ్యాడు. వారి తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.





## తుంబూరి దయాకర్ రెడ్డిని కలిసిన ఇల్లందు నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావురి రామచంద్రయ్య

**తొలి అక్షరం/బయ్యారం, జనవరి 29:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య ఈరోజు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మహాత్యులు తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మేనల్లుడు తుంబూరి దయాకర్ రెడ్డి ఖమ్మం లో శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీసు ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి ఆయన తో బయ్యారం కాంగ్రెస్ పార్టీ పరిస్థితుల అలాగే మండలంలో ఉన్న సమస్యలపై వారికి వివరించడం జరిగింది వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 29 :** బీసీల అభ్యున్నతి కోసం బీసీలను సంఘటితం చేస్తూ నరసింహులపేట మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మురళీధర్ సారాయి మరియు జిల్లా అధ్యక్షుడు బండారు వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం నరసింహుల పేట మండలం జాతీయ బిసి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడిగా బండి రమేష్ .ప్రధాన కార్యదర్శిగా దొనికని రామన్న . ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. రమేష్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడుగా సమ్మయ్యగారు మైదం దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న, కొండబత్తిని జగదీశ్వర్, వడ్డేపల్లి మల్లికార్జున్ మంద రాజు సలగు వెంకటేశ్వర్లు కొరవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య గారు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నేతల చేరిక

**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29:** హన్మకొండ క్యాంప్ ఆఫీస్ లో గ్రేటర్ వరంగల్ హన్మకొండ 59 వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన యూత్ నాయకులు జిల్లా మీడియా ఐటి సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకలారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని , ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేని పోనీ కుంతీ సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ , బిజెపి పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేర్రిన వారిలో 59 వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం, ఖాలిద్, హుసేన్, యాదగిరి రాజు తదితరులు ఉన్నారు. మహమ్మద్ అంకుష్ కౌటిల్ రెడ్డి, రాప్రసేడ్, నల్ల సత్యనారాయణ, పల్లకొండ సతీష్, కోన శ్రీకర్ పాల్గొన్నారు.

## వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి సంతాపం తెలిపారు. అనంతరం సర్వసభ సమావేశంలో మేయర్ ప్రవేశపెట్టిన పలు బిల్లులకు ఆమోదం తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13 డివిజన్ల పరిధిలో లోని విలీన గ్రామాలలో సీసీ రోడ్లు ,డ్రైనేజీల కోసం నిధులు కేటాయించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం, ఇతర భూ చట్టాలపై అవగాహన సదస్సు

- **పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 29:** లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన భూ భారతి చట్టం మరియు ఇతర భూ చట్టాలపై అవగాహన సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సదస్సులో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు సదస్సులో ప్రతినిధులు విరివిగా ప్రసంగించారు. శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రైతుల హక్కులు మరియు భూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భూమి సునీల్ భూ భారతి చట్టం యొక్క ముఖ్యాంశాలను వివరించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ చర్యలను వివరించారుఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ. రైతులకు భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, భూ హక్కుల పరిరక్షణకు ఇది ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని వివరించారు.రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ.రైతుల హక్కులు మరియు భూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను తెలుసుకోవడం ద్వారా భూ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనగలరని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు న్యాయ పరంగా ఎంతగానో సహాయపడుతుందని వివరించారు.భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ మాట్లాడుతూ.భూ భారతి చట్టం యొక్క ముఖ్యాంశాలను వివరించారు.ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ, భూ హక్కుల పరిరక్షణ, భూ వివాదాల పరిష్కారం వంటి అంశాలు ఎలా సులభతరం అవుతాయో వివరించారు. రైతులు ఈ చట్టం ద్వారా పొందగల ప్రయోజనాలను వివరించారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. రైతుల హక్కులను పరిరక్షించడానికి భూ చట్టాలలో మార్పులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. భూ భారతి చట్టం ఈ మార్పులకు దోహదం చేస్తుందని తెలిపారు..నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. భూ భారతి చట్టం అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ కుమార్ సింగ్, ఆర్డీవోలు, ఎమార్వోలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, రైతు సోదరులు, యువ నాయకులు, యువ రైతులు, మహిళ రైతులు, పాల్గొన్నారు..

# మొగలిగిద్ద పాఠశాల ప్రారంభించి 150 సం. పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం పర్యటన

- **శుక్రవారం మొగిలిగిద్ద గ్రామానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **దాదాపు పదివేల మందితో సభ నిర్వహణ-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల పునర్ నిర్మించడం పెద్ద సాహసోపేతమైన నిర్ణయం**
- **ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్మశాన వాటిక దగ్గర నిర్మించడం అనాలోచిత నిర్ణయం**
- **గద్దర్ ఏనాడు పదవులు ఆశించిన వ్యక్తి కాదు-ఎమ్మెల్యే**
- **ఆయన ఆటపాట ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన ప్రజా వీరుడు**
- **పద్మభూషణ్ అవార్డుకు ఆయన అన్ని రకాలుగా అర్హుడు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి29:** రంగారెడ్డి జిల్లా,ఫరుక్ నగర మండలం మొగిలిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న విద్యా వారోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం రాకపూర్వమే బ్రిటిష్ కాలం నాటి పురాతనమైన ప్రభుత్వ పాఠశాల మొగిలిగిద్ద ఉన్నత పాఠశాల ఈ పాఠశాలలో చదివిన ఎందరో మహానుభావులు పెద్ద పెద్ద పదవులు చేపట్టి ఆ పాఠశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారు.ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు బూర్గుల రామకృష్ణారావు ఆయన ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలు అందించారు అలాగే అన్నారం గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ గా పనిచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎమ్మెల్యేలు,డాక్టర్లు,లాయర్లు, ఇంజనీర్లు గా తయారుచేసిన మొగిలిగిద్ద పాఠశాల 150 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రొఫెసర్ హరిగోపాల్ సారథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సారధ్యంలో మొగలిగిద్ద విద్య వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విద్యా వారోత్సవాల్లో భాగంగా ఈనెల శుక్రవారం ముఖ్యమంత్రి పాల్గొననున్నారని ఈ పర్యటన సందర్భంగా మొగలిగిద్ద గ్రామంలో సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు,పలువురు విద్యావేత్తలతో సహ దాదాపు పదివేల మందితో సభ నిర్వహించనున్నారని తెలిపారు. విద్యకు ప్రాముఖ్యతనిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లతోపాటు రాష్ట్రంలోని ఆయా పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించారని అన్నారు. మొగిలిగిద్ద పాఠశాల నుద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతోందని. ఈ పాఠశాలను బాగు చేయాలన్న సంకల్పంతో నా సొంత నిధులు వెచ్చించి ప్రహరీ గోడ, మూత్రశాలతో పాటు పాఠశాలకు సంబంధించిన కొంత సామాగ్రిని సమకూర్చడం జరిగిందని. అందుకే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ రెడ్డిని ఈ స్కూల్ కు ఆహ్వానించి ఇక్కడ ఉన్న సమస్యను వివరించడం జరిగిందని అన్నారు. నేను చదువు విలువ తెలిసిన వ్యక్తిని కాబట్టి శిథిలావస్థలో ఉన్న షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను దాతల సహాయంతో పునర్నిర్మించడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని ఇది ఒక పెద్ద సాహసోపేతమైన నిర్ణయమని ఈ మహా యజ్ఞంలో ఎంతోమంది దాతలు పాలుపంచుకుంటున్నారు.వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్మశాన వాటి దగ్గర నిర్మించడం పెద్ద అనాలోచిత నిర్ణయం అక్కడ భవనాన్ని చూస్తుంటే లోతట్టు ప్రాంతంలో కట్టిన భవనంలా కనిపిస్తోంది. ఒక భవనాన్ని ఎలా నిర్మించాలో ఎక్కడ నిర్మించాలో తెలియకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నేను కూడా విద్య, వైద్యం,నిరుద్యోగం, విశాలపైనే నా మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.ఇక్కడి ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా మైక్రోసాఫ్ట్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ పద్మభూషణ్ అవార్డు విషయంలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమాధానమిస్తూ బండి సంజయ్ తొండి సంజయ్ అని ఉమ్మడి రాష్ట్రంలో గద్దర్ పీడిత వర్గాల తరఫున బడుగు బలహీన వర్గాల తరఫున పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని కొనియాడారు. ఆయన ఆటపాట ద్వారా సమాజాన్ని చైతన్యపరిచి మేల్కొల్పిన ప్రజా వీరుడు అని అన్నారు గద్దర్ ఏనాడూ పదవులను ఆశించిన వ్యక్తి కాదు ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వ్యక్తి ఆయన ఏ పార్టీకి సంబంధం లేని వ్యక్తి ఆయన ప్రజల మనిషి పద్మభూషణ్ అవార్డుకు ఆయన అన్ని రకాలుగా అర్హుడు అని అన్నారు.

## కాజీపేటలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం

**- ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకలు మహాజన సభను విజయవంతం చేయాలని పిలుపు**



**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29:** కాజీపేట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట్ల మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ముఖ్య అతిధులు గా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు సురేంద్ర మాదిగ పాల్గొని మాదిగ జాతికి అత్యున్నతనం మైన పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగకు దక్కడం ఆనందాయకమని, ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగకి శుభాకాంక్షలు తెలియజేశారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో సామాజిక రుగ్మతలపై పోరాటాలు చేసినందుకు గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 7న లక్షలాది డప్పులు వేలాది గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మొట్టమొదట సుప్రీంకోర్టు తీర్పును అమలు పరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఫిబ్రవరి 7 లోపే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లేని పక్షంలో హైదరాబాద్ నగరం లక్షలాది డబ్బులతో వేలాది గొంతుకలతో మాదిగ దండోరా వేస్తామని మాట్లాడడం జరిగింది గౌరవ అతిథి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఎస్సీ వర్గీకరణ జరుగుతే మాదిగ జాతికి సామాజిక రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో మాదిగల స్థానానికి ఎదుగుతారని పిలుపునిచ్చినారు.. మరొక కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ మాదిగ మాట్లాడుతూ.. మాదిగలకు రాజకీయ భవిష్యత్తు అత్యున్న స్థానంలో ఉంటామని సమాజంలో అరుదైన గౌరవం దక్కుతుందని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో పిల్లి కృష్ణ ఫర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కాజీపేట మండల నాయకులు రాజార క్రాంతి మాదిగ, మాతంగి కిరణ్ మాదిగ, మాచర్ల శేఖర్, సిరిపాక కుమారస్వామి మాదిగ, కాంగ్రెస్ నాయకులు కాంపల్లి లక్ష్మణ్, కాలేశ్వరం వంశీ, పొలిమేర గోపి, పొడిశెట్టి జార్జ్, బట్టు సమోదర్, బీర్రు ఏకాంబరం, అరుంధతి, మాదిగ కుల సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, కో-కన్వీనర్ రామగిరి శ్రీనివాస్, ఆర్గనైజర్ తిరుపతి, నందిపాక శంకర్, జన్ను పృథ్వీ, జేరిపోతుల బాబు, పాల్గొన్నారు.

## తెలంగాణ మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బెజ్జం ప్రేమ్ కుమార్ నియామకం



**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 29:** జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర (టిఎంఎం) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్ కు చెందిన బెజ్జం ప్రేమ్ కుమార్ ను నియమించినట్లు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేసముద్రంలో బుధవారం నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి బెజం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి ఆసోద భాస్కర్, పోలిట్ బ్యూరో సభ్యులు బెజ్జం ఐలేష్, రాష్ట్ర నాయకులు బెజ్జం రమేష్, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## మొగలిగిద్ద, చించోడు మండలాలను ప్రకటిస్తే రెండు మండలాలకు రెండు కోట్లు

- రెండు కోట్ల చెక్కులను ముఖ్యమంత్రికి ఇస్తా
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మండలాలు కావాలని ధర్నా చేసింది మీరు కాదా?
- అధికార పక్షంలో మండలాలను ఎందుకు ప్రకటించరు?
- మండలాలను ప్రకటిస్తే స్వయంగా నేనే ముఖ్యమంత్రి కి ఎదురెళ్లి స్వాగతిస్తా
- ప్రభుత్వ కళాశాలను నిర్మించే పరిస్థితులలో ప్రభుత్వం లేదా?
- ప్రభుత్వ కళాశాలకు ప్రైవేట్ చెందాలెందుకు?
- కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటిస్తే నా వంతు సహాయం కూడా నేను చేస్తా



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి29:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మొగిలిగిద్ద చించోడు గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని ధర్నాలు చేసి, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇంకా మండలాలుగా ప్రకటించకపోవడం ఏమిటని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్సీ నాగూర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాభిష్టం మేరకు నడుచుకోవాల్సిన ప్రభుత్వాలు తెలంగాణలో ఎన్నో గ్రామపంచాయతీలు మండలాలు ప్రకటించినప్పటికీ, మొగిలిగిద్ద చించోడులను మండలాలుగా ఏర్పాటు చేయకపోవడం కేవలం ప్రకటనలకే పరిమితం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇంకా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఒకవేళ మొగిలిగిద్ద చించోడు మండలాలను 48 గంటల్లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తే నేనే ఆయనకు ఎదురెల్లి స్వాగతిస్తానని, సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తానని, రెండు మండలాలకు, ఒక్కొక్క మండలానికి కలిపి కోటి రూపాయల అభివృద్ధి విరాళం స్వయంగా ముఖ్యమంత్రి కి చెక్కు రూపంలో ఇస్తానని మీడియా సమావేశంలో తెలియజేశారు. పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం షాద్నగర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణాన్ని ఎందుకు చేపట్టడం లేదని, అందుకు సంబంధించిన నిధులు లేవా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తే తన వంతు సహాయ సహకారాలు అందించి వస్తు రూపకంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు. ఇదే సమావేశంలో మొగిలిగిద్ద వాసి గుట్ట రాజు మాట్లాడుతూ ఇంతకుముందు తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుతం ఎమ్మెల్యే శంకర్ వెంబడి తిరిగి మొగిలిగిద్ద మండలం కోసం అనేక ధర్నాలు చేశామని, రోడ్లపై బైఠాయించి నిరసన తెలిపామని, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామంలో అధిక మెజారిటీ ఇచ్చామని, గెలిచిన తర్వాత సంవత్సరం వరకు కూడా మండలాన్ని ప్రకటించకపోతే పరిణామాలు కూడా అలాగే ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గతంలో మొగిలిగిద్దను మండలంగా ప్రకటించాలని పోరాటం చేసిన మొగిలిగిద్ద గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

- నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ,రంగారావు



**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి అని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రంగారావు విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని, ముందుకు సాగాలని నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం .రంగారావు కోరారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఎస్జీటీ ఉపాధ్యాయురాలు ఆకుల శోభారాణి అందించిన స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు స్వీయ క్రమశిక్షణను పాటించాలన్నారు. అప్పలరావుపేట హైస్కూల్ హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల షెడ్యూలు విడుదలైనందున విద్యార్థులు పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. 100 శాతం ఫలితాలను సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న అంశాన్ని ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. అప్పలరావుపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆకుల శోభారాణి గతంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించగా ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే మెటీరియల్ అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సొంత ఖర్చులతో అవసరమైన వస్తువులు కొనుగోలు చేసి ఉచితంగా అందిస్తున్న శోభారాణిని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, హై స్కూల్ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, భూలక్ష్మి,దయాకర్, రమేష్, అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై అవగాహన సదస్సు




**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 29:** కేసముద్రం మండల కేంద్రంలోని కేసముద్రం స్టేషన్ రైతు వేదికలో కేసముద్రం రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో వరి పంటపై సోకుతున్న వ్యాధులపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మాలతి, క్రిబ్ కో సంస్థ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో రైతులకు వరి పంటపై చీడపురుగు నివారణ పంటలను సోకుతున్న వ్యాధులపై చిన్న చిన్న చిట్కాల ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా ఎలా లాభాల అర్జించాలనే అంశాలపై కేసంద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మాలతి రామకృష్ణయ్య మాట్లాడుతూ వరి పంటలపై సోకుతున్న చీడపురుగుల నివారణ పద్ధతులు చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించొచ్చు ఎలా అనే అంశాలపై మల్యాల శాస్త్రవేత్త మొదటగా వరి విత్తనాలు విత్తినప్పటినుంచి వరి నాటు వేసే వరకు చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకున్నట్లయితే గొట్టం నివారణ కత్తెర పురుగు నివారణ సుడిదోమ నివారణ చిడపిరుగుల నివారణ చాలా సునాయాసంగా అధికమించొచ్చని వాడే ఎరువులు తక్కువ మోదాలో వాడినట్లయితే భూమి వినాశనం కాకుండా రైతుకు స్నేహితులుగా ఉండే వానపాములను రక్షించుకొని పంటకు అనుకూల యోగ్యంగా తోడ్పాటు అందిస్తాయని రైతులు ముఖ్యంగా కాంపోస్ట్ ఎరువులు పచ్చి రొట్టె వాడకం వల్ల భూమిలో సారావంతం పెరిగి రైతుకు అధిక దిగుబడి వచ్చి రైతు లాభాలలో చేకూరుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పొదిల నరసింహారెడ్డి, శాగంటి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, బండి వెంకన్న, జూకంటి కుమారస్వామి క్రిబ్ కో సేల్స్ ఆఫీసర్ తులసీదర్ రెడ్డి రైతు విస్తరణ అధికారి లావణ్య వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టల అవగాహనపై విద్యార్థులకు సదస్సు

- సదస్సు ఏర్పాటు చేసిన షీ టీం
- కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్




**తొలి అక్షరం/మహబుబాబాద్ జనవరి 29:** మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం లో బుధవారం షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా షీ టీం, భరోసా, సైబర్ క్రైమ్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి చట్టలను విద్యార్థులకు షీ టీం సభ్యులు వివరించారు. గుడ్ టచ్,బ్యాడ్,టచ్ అలాగే స్కూల్ వయసు లో జరిగే ప్రేమలు తద్వారా ఎదుర్కొనే పేను సమస్యల గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. నేటి విద్యార్థులు తరచూ అన్ లైన్ గేమ్స్ మీద విపరీతమైన క్రేజ్ ఉన్న దృష్ట్యా జరిగే అనర్థాలను సైబర్ నేరాలకు ఎలా బలై తమో వివరించారు. హ్యూమన్ ట్రాఫికింగ్ ( మానవుల అక్రమ రవాణా) గురించి పోలీస్ షీ టీం, ఎస్.ఎచ్.వో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వా హెచ్. ఆనందం,భరోసా కో ఆర్డినేటర్ జోత్స్న, హ్యూమన్ ట్రాఫికింగ్ సుప్రజ, షీ టీం సభ్యులు అరుణ, పార్వతి లు విద్యార్థులకు అవగాహన పరిచారు. పాఠశాల ఉపాధ్యాయులు రితీష్, దుర్గా ప్రసాద్, మోసిన్ బేగ్,అమన్ పాషా, యాసిన్ ,నర్సి లాల్, జితేంద్ర భాగ్, శృతి,ఉన్నారు.

## నేటినుండి జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు




**తొలి అక్షరం/మహబూబాబాద్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కుష్టు వ్యాధిగ్రస్తులకు అందించిన విశిష్ట సేవలకు ప్రతీ సంవత్సరం జనవరి 30 గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తలపెడుతున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు స్పర్ష్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు మరియు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాలను నిర్వహిస్తున్నామని లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలోని లెప్రసీ రోగులను ప్రేమతో ఆదరించాలని మరియు భారతదేశం నుండి ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని తద్వారా మన ఆశయం "బీట్ లెప్రసీ"(BEAT LEPROSY) నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. అందరికీ అవగాహన కల్పిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. జిల్లాలో లెప్రసీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలియచేస్తూ మరియు లెప్రసీ వ్యాధిగ్రస్తులు చికిత్స తీసుకోకపోతే అంగవైకల్యాలు సంభవిస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## తిరుమల శ్రీ వారి సేవలో తరించిన నెక్కొండ మండల భక్తులు



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం లో శ్రీవారి సేవకులుగా చేరిన నెక్కొండ సంగెం మండలాలకు చెందిన భక్తులు గత వారం రోజులుగా శ్రీ వెంకటేశ్వర స్వామికి భక్తులకు సేవలను చేస్తున్నారు. గర్భగుడిలో , మాడవీధుల్లో, లగేజ్ కౌంటర్లలో, అన్న ప్రసాదాలు, కాజు కటింగ్ , వసతి గృహాల వద్ద, వైకుంఠ క్యూ కాంప్లెక్స్ లో, కళ్యాణ కట్ట వద్ద, శాస్త్ర దీపారాధన, వికలాంగులకు, వృద్ధులకువిశేష సేవలు అందించడం జరిగింది. అలాగే లడ్డు ప్రసాదాలు, కొబ్బరికాయలు విక్రశాలలో కూడా సేవలు అందించారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సేవలో తరించిన భక్తులు,సేవకులు కొమ్ము రమేష్, రూపురెడ్డి సుధాకర్ రెడ్డి, గిరగాని శ్రీనివాస్, గుల్ల పెల్లి ఉమందర్ . బంధు లక్ష్మన్, కారింగుల సురేష్, కనకం పూర్ణచంధర్, దాసరి శ్రీనివాస్. చెరుకు యాదగిరి, దేవరాజ్, రత్నాకర్ రెడ్డి, మనోజ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్





**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29:** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎర్ర ప్రియాంక - పులి అనిల్ నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్ కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన జిడబ్ల్యుఎంసి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి



**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29:** హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని గ్రేటర్ వరంగల్ డిప్యూటీ కమిషనర్, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొట్ట మొదటి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం



**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29:** గ్రేటర్ వరంగల్ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో బుధవారం బాల సముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కి చెందిన కార్పొరేటర్లతో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సైతం హాజరుయ్యారు. అదే విధంగా డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్లో చర్చించాల్సిన తీరుపై కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేశారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవం

**- సీఐ సాయి రమణ, ఎస్ఐ రఘుపతి**

**తొలిఅక్షరం/ఖానాపురం, జనవరి 29:** ఖానాపురం మండలకేంద్రంలో జాతీయ రహదారి పై రోడ్డు భద్రతా మాసోత్సవం లో భాగంగా సీఐ దుగ్గొండి, సాయి రమణ, ఖానాపూర్ ఎస్ ఐ రఘుపతి, ప్రొబేషనరీ ఎస్ఐ హేమలత ల ఆద్వర్యంలో, స్కూల్ బస్ డ్రైవర్ లకు, టూ వీలర్ రైడర్స్ కు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.



## ఎన్.ఎఫ్.ఎచ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**తొలి అక్షరం/బయ్యారం,జనవరి 29:** మండలంలో కొత్తగూడెం పంచాయతీ పరిధి మండల ప్రాథమికోన్నత పాఠశాల నందు బుధవారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండే షన్ మిషన్ మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను సీఐ రవి కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు చిరంజీవి,ఎస్సై తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేవీ సైనికునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29 :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధి లోని హసన్పర్తి గ్రామానికి చెందిన ఆకుల వంశీకృష్ణ (ఇండియన్ కోస్ట్ గార్డ్ ) నేవీ సైనికుడిగా పనిచేస్తూ గుజరాత్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వంశీకృష్ణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నేవీ అధికారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సహస్ర లింగాల దేవాలయంలో వైభవంగా మౌని అమావాస్య వేడుకలు




**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 29:** జగిత్యాల పట్టణ సమీపంలోని, ధర్మపురి రోడ్డులో ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా వెయ్యి లింగాలతో నిర్మాణమైన సహస్ర లింగాల దేవాలయంలో అంగరంగ వైభవంగా మౌని అమావాస్య వేడుకలు జరిగాయి. అందులో భాగంగా వెయ్యి మంది మాతలు వెయ్యి లింగాలకు అభిషేకాలు జరిపారు. ఉదయం 8 గంటల నుంచి చుట్టుపక్కల ప్రాంతాల దారులన్నీ స హస్ర లింగాల దేవాలయం వైపే నడిచాయి. అభిషేకాల అనంతరం, రెండు వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతులు. అనంతుల లవ కుమార్, రజిని దంపతులు, ఆలయ ఫౌండర్ చైర్మన్ నల మాసు గంగాధర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు, మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాల అవస్థాపన సౌకర్యాలు

**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 29:** శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపక బృందం జగిత్యాల లోని స్థానిక వాణి జూనియర్ కళాశాల లో మా డిగ్రీ కాలేజీ దర్శించండి మరియు చేరండి అనే నినాదానంతో విద్యార్థులకు కళాశాలలో ఉన్న వసతులు మరియు ఫ్యాకల్టీ గురించి వివరించారు. ప్రతి విభాగం టాపర్ కు ప్రతి ఏటా 50,000 నగదు అవార్డు కాసుగంటి ట్రస్ట్ వారు వితరణ చేయనున్నారు. లెఫ్టినెంట్ పి. రాజు జువాలజీ విభాగం, డా.సాయి మధుకర్ రసాయన శాస్త్ర విభాగం, కొక్కుల సురేందర్ లైబ్రేరియన్, కందుకూరు శ్రీనివాస్ ఎకనామిక్స్ విభాగం, పి శ్రీనివాస్ చరిత్ర విభాగం వారు పాల్గొన్నారు.



# జనసాంద్రమైన ఏడుపాయల









- ఏడుపాయల్లో లక్షలాది భక్తుల పుణ్యస్నానాలు
- దుర్గమ్మ నామస్మరణతో మర్మోగిన గుట్టలు
- అధికారుల ఏర్పాట్లపై భక్తుల విమర్శలు

**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 29:** తెలంగాణా రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలోని మాంజీర నది పాయల్లో బుధవారం మాగా అమావాస్య పురస్కరించుకొని వేలాది మంది భక్తులు పుణ్య స్థానాలు ఆచరించారు. ఉత్సవాలను ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్నానాలాచరించేందుకు తెలంగాణతోపాటు కర్ణాటక,మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు చెందిన దాదాపుగా లక్షలాదిగా భక్తులు వివిధ వాహనాలలో తరలి వచ్చిఏడుపాయల లోని మంజీరాలో పుణ్య స్నానాలచరిస్తే సకల పాపాలు తొలగిపోవాలని మొక్కుకున్నారు.వనదుర్గాదేవి గర్భాలయంలో వేకువ జామున నే 5 గం.కు ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సుందరంగా అలంకరించి,ప్రత్యేక పూజలు,మంగళ హారతి,పంచామృతాలు, విశేష పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.క్యూ లైన్ లలో భక్తులు గంటల తరబడి నిలబడి అమ్మవారిని దర్శించుకున్నారు. మరికొందరు అమ్మవారికి భక్తులు ఓడి బియ్యం,తల నీలాలుసమర్పించారు.సంతానం లేని భక్తులు సంతాన గుండంలో స్నానాలాచరిస్తూ తమతమ మొక్కలు చెల్లించుకున్నారు. ఇంకొందరు అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల ముందు డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేశారు. **తప్పని తిప్పలు..... కాలినడక నే దిక్కు** మఘా స్నానాలు ఆచరించడానికి నాలుగు చక్రాల వాహన దారులకు తిప్పలు తప్పలేదు. అమ్మవారి సన్నిధిలోనీ మంజీరా నది పాయలలో మాఘ స్నానాలు ఆచరించడానికి వెళితే వాహనాలనుపార్కింగ్ స్థలం నుండి కిలోమీటర్ మేర నిలుపుదల చేసి కాలినడక ఆలయానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నాలుగు చక్రాల వాహనాలు ఆలయ పరిసర ప్రాంతాల్లో కి అనుమతి ఇస్తే భక్తులకు ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తించిన పోలీసులు నగ్సాన్ పల్లి వైపు చెలిమెల కుంట దగ్గర పోతన్ శెట్టి పల్లి వైపు రెండో బ్రిడ్జి దగ్గర వాహనాలు ఆపివేశారు. కానీ వాహనాలు నిలుపుదల చేసిన భక్తులకు పోతన్ శెట్టి పల్లి రెండవ బ్రిడ్జి వద్ద ఆటోను ఏర్పాటు చేసి కమాన్ నుండి వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిఉంది కానీ సంబంధిత అధికారులు కానీ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పట్టించుకోలేదు. దీంతో వాహనదారులు కాలినడకే శరణ్యం అయ్యింది. అసలే భానుడి ప్రతాపానికి ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో కాలినడకన వచ్చిన భక్తులు త్రాగు నీటి వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డారు.**ప్రత్యేకం.... శట గోపం...** ప్రత్యేక దర్శనం కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దర్శనం టికెట్ ధరను ఇష్టారీతిన పెంచడం తో అమ్మవారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు షట గోపం పెట్టారు. ప్రతి రోజు ప్రత్యేక దర్శనం టికెట్ ధర 80రూపాయలు కాగా వారికి ఒక లడ్డు ఉచితంగా ఇస్తారు. అయితే మాఘ స్నానాలు ఆచరించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని గ్రహించిన ఆలయ ఇఓ చంద్రశేఖర్ ప్రత్యేక దర్శనం టికెట్ లధర100రూపాయలకు పెంచడమే కాకుండా ప్రత్యేక దర్శనం టికెట్ భక్తులకు ఇవ్వాల్సిన ఉచిత ఒక లడ్డు లో ను కొత విధించి ప్రత్యేక దర్శన భక్తులకు శట గోపం పెట్టారు. **దుర్గమ్మ సేవలో అదనపు కలెక్టర్** మాఘ అమావాస్య ను పురస్కరించుకొని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం ఆయన ఏడుపాయలకు చేరుకోగా ఆలయ ఇఓ చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం ఆయన వన దుర్గ భవాని మాత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు వీరికి ఆలయ ఇఓ చంద్రశేఖర్ శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాఘ స్నానాల ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఇఓ చంద్రశేఖర్ సూచించారు. **షవర్లు పనిచేయక భక్తుల ఇబ్బందులు** మాఘ స్నానాల కోసం ఏర్పాటు చేసిన షవర్ బాత్ లు ఉత్సావ విగ్రహాలను తలపించాయి. కేవలం ఆలయ పరిసర ప్రాంత పాయ వద్ద, చెక్ డాం వద్ద ఏర్పాటు చేసిన షవర్ బాత్ లు పని చేశాయి. తప్ప ఘనపూర్ ఆనకట్ట వద్ద, మొదటి బ్రిడ్జి వద్ద గల షవర్ బాత్ లు పనిచేయడం లేదు. దీంతో మహిళలు, చిన్న పిల్లలు స్నానాలు ఆచరించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. **క్యూ లైన్ లో ఇఓ డ్రైవర్ హాల్ చల్...** అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లో వేచివున్న భక్తులకు ఇఓ డ్రైవర్ అత్యుత్సాహం ప్రదర్శించాడు. దీంతో భక్తులకు, ఇఓ డ్రైవర్ ల మధ్య వాగ్వివాదా%శీ% చోటుచేసుకుంది. ఎంతో భక్తి శ్రద్ధలతో ఓపికతో క్యూలైన్ లలో నిలుచొని అమ్మవారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తుల తో ఇఓ ప్రయివేటు ప్రైవేట్ డ్రైవర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది అవతారం ఎత్తి దర్శనం కోసం వేచి ఉన్న మహిళ భక్తుల తో దురుసుగా ప్రవర్తించాడు. గమనించిన భక్తులు ఆయన తీరును నిలదీషారు. **భానుడి ప్రతాపం..... త్రాగు నీరు తాపం** అమ్మవారినిదర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సౌకర్యాల కల్పన కల్పించడంలో సంబంధితఅధికారులువిఫలమయ్యారన్న విమర్శలు వచ్చాయి. భానుడి ప్రతాపానికి ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు త్రాగు నీరు కోసం ఇబ్బందులు తప్పలేదు. త్రాగు నీరు వసతులు కల్పించాల్సిన అధికారులు ఏర్పాట్లు విస్మరించడం మూలంగా భక్తులకు ఇక్కట్లు తప్పలేదు.ఏడుపాయల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా , మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో సుమారు 231మంది పోలీసులతో, పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, శ్యాంరావు, ప్రతాప్ రెడ్డి,శ్రీనివాస్ శర్మ, రాజు,నరేష్, మహేష్, రమేష్,బలరాం,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకల మహాజనసభను విజయవంతం చేయండి

**తొలి అక్షరం/హనుమకొండ, జనవరి 29:** హైదరాబాదు లో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల మహాజనసభ కు, ప్రతి బహుజన నాయకుడు, కార్మికులు, కర్షకులు, నాయకులు డప్పు చప్పుళ్ల తో తరలిరావాలని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసుల మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం కాజీపేట పట్టణ అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు ఫిబ్రవరి 7 న జరిగే చలో హైదరాబాదు కార్యక్రమానికి మద్దతుగా 47 వ డివిజన్ డీజిల్ కాలనీ బాపూజీ నగర్ భవాని నగర్ బాలాజీ నగర్ కాలనీలలో ప్రచారం చేస్తూ డిజిల్ కాలనీ చౌరస్తా రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ స్థలంలో సమావేశం ఏర్పాటు చేసి పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 తారీఖున ప్రతి మాదిగ బిడ్డ సంకకు డప్పు వేసుకొని సమావేశానికి హాజరు కావలసినదిగా పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం మన జాతి కోసం 30 సంవత్సరాలు పోరాడి అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ద్వారా మనకు హక్కులు సంపాదించి పెట్టినాడు ఆయన సంపాదించిన హక్కులను షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలు జనాభా ప్రాతిపదికన వారి వాటాలు పంచుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినది దానికి



అనుగుణంగానే ఈ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 47 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయకుమార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు వెలవడగానే మన ముఖ్యమంత్రి నిండు శాసనసభలో వర్గీకరణను అమలు చేస్తానని వాగ్దానం చేసినారు కానీ కొన్ని అనివార్య కారణాల వలన అమలు చేయలేకపోయినారు ఇప్పటికైనా ఫిబ్రవరి 7వ తారీకు లోపు తప్పకుండా చేస్తాడని నమ్మకము ఉన్నది మాదిగల మీద మన ముఖ్యమంత్రికి అమితమైన ప్రేమ ఆయన రాజకీయ జీవితానికి పునాది మాదిగలే అని చాలా సార్లు బహిరంగంగా తెలిపినాడు తప్పకుండా వర్గీకరణ చేస్తాడు ఆయనకు అన్ని విధాలుగా మాదిగ జాతి తోడు నీడగా ఉండాలని తెలిపినారు ఇంకా ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కో కన్వీనర్ రామగిరి శ్రీనివాస్ మేకల మల్లికార్జున్ మాచర్ల శేఖర్ కొంద్ర తిరుపతి కాంపెల్లి లక్ష్మణ్ సిరిపాక కుమారస్వామి కాలేశ్వరం వంశీ నందిపాక శంకర్ పొడి శెట్టి జార్జి బిర్రు ఏకాంబరం పొలిమేర గోపి బట్టు సమోధర్ జన్ను పృధ్వి జేరిపోతుల బాబు మరియు అరుణోదయ కళామండలి సభ్యులు బొడ్డు కుమారస్వామి బి కే బృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం డివిజన్ మొత్తం అంబేద్కర్ జగ్జీవన్ రామ్ పద్మశ్రీ మందకృష్ణ పేరుతో పాటలు పాడుతూ జనాన్ని ఉత్తేజ పరచడం జరిగినది. ఏడవ తారీఖు ఫిబ్రవరి మాదిగ బిడ్డలందరూ హైదరాబాదుకు తరలిరావాలని మరో మారు పిలుపునిచ్చారు.

# సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకు

## హీరోయిన్‌గా శ్రీలీల..?



బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహర్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రోడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహీంద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహర్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది : తాప్సీ

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.

# వేగంగా డ్యాన్స్ చేయడం ఆపేయండి..

## మహేశ్, ప్రభాస్, చరణ్, అల్లు అర్జున్ లకు షారుఖ్ ఖాన్ విజ్ఞప్తి



సౌత్ ఇండియా సినీ స్టార్లు మహేశ్‌బాబు, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, యశ్, రజనీకాంత్, విజయ్ తదితరులకు బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కీలక సూచన చేశారు. వారందరూ తన స్నేహితులేనని పేర్కొన్న ఆయన.. వారు వేగంగా డ్యాన్స్ చేయడం ఆపాలని, ఎందుకంటే ఈ విషయంలో వారిని ఫాలో కావడం కష్టమని చెబుతూ నవ్వులు పూయించారు. దుబాయ్ వేదికగా జరిగిన 'గ్లోబల్ విలేజ్' కార్యక్రమానికి హాజరైన షారుఖ్ ఖాన్ వేదికపై డ్యాన్స్ చేసి ఉర్రూతలూగించారు. అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభాస్ ప్రస్తుతం 'కింగ్' సినిమాలో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ కీలక పాత్రలో కనిపించనుంది. కాగా, షారుఖ్, నయనతార, విజయ్ సేతుపతి, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన 'జవాన్' సినిమా రూ. 1000 కోట్లకుపైగా వసూలు చేసింది.





# అకీరాతో సినిమాకు 'పంజా' డైరెక్టర్‌ఆసక్తి



అవకాశం వస్తే తప్పకుండా పవన్ కల్యాణ్ తనయుడు అకీరాతో సినిమా చేస్తానని కోలీవుడ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా 'పంజా' చిత్రాన్ని తెరకెక్కించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దర్శకుడు విష్ణువర్ధన్. ఆయన తాజా చిత్రం 'ప్రేమిస్తావా' ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అకీరాతో దర్శకుడు విష్ణు సినిమా తెరకెక్కించనున్నారని ఇటీవల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అకీరాతో 'పంజా' సీక్వెల్'ని కానీ, వేరే సినిమాగానీ తీస్తున్నారా? అని మీడియా ప్రశ్నించింది. దానికి ఆయన స్పందిస్తూ, తానేదీ ముందుగా ప్రణాళిక చేయనని, దేనికైనా సమయం రావాలని, 'పంజా' కూడా ప్రణాళిక చేసి తీసింది కాదని పేర్కొన్నారు. 'పంజా' తర్వాత తెలుగులో మళ్లీ సినిమాలు చేయకపోవడంపై మాట్లాడుతూ.. తెలుగులో ప్రతిపాదనలు వచ్చిన సమయంలో వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉన్నానని, అందుకే ఇక్కడ సినిమాలు చేయలేకపోయానని వివరణ ఇచ్చారు. ఒకవేళ తాను మరో తెలుగు సినిమా చేయకపోతే తన తల్లి ఊరుకోరని అన్నారు.

# వరుణ్ తేజ్ 15..

## హారర్ వేట మొదలైంది!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన కెరీర్‌లో మళ్లీ బిగ్ హిట్ కొట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల వచ్చిన సినిమాలతో ఊహించిన స్థాయిలో సక్సెస్ రాకపోయినా, వరుణ్ ఎప్పటికప్పుడు తన సినిమాల విషయంలో కొత్తదనాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. తాజాగా ఓ భారీ హారర్ కామెడీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. మెర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఇటీవల అధికారికంగా ఈ సినిమా ప్రకటన రాగా, ఒక క్రియేటివ్ పోస్టర్‌తో సినిమాపై అంచనాలు పెంచేశారు మేకర్స్. హారర్ నేపథ్యంలో కామెడీతో కూడిన వినోదాన్ని అందించేందుకు ఈ ప్రాజెక్ట్‌ను భారీగా ప్లాన్ చేస్తున్నారు. ఇక తాజాగా టీమ్ పూర్తిగా వియత్నాంలో సెటిలైంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లను స్కౌటింగ్ చేస్తూనే, కథా చర్చలను కూడా ముగిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే విడుదలైన చిత్ర యూనిట్ తాజా ఫోటోల్లో, వరుణ్ తేజ్ వియత్నాం బ్యాక్‌డ్రాప్‌లో స్టన్నింగ్ లుక్‌తో కనిపించారు. సహజంగా మెగా హీరోలకు అందం, స్టైల్ లో ఏ మాత్రం తగ్గదు. ఇప్పుడు వరుణ్ కూడా ఈ సినిమాకి తగ్గట్టు తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ ఈ సినిమాపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. ఇది వరుణ్ తేజ్‌కు చాలా కీలకమైన సినిమా. ఇటీవల కొన్ని ప్రయోగాత్మక చిత్రాలు చేసినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలు అందుకోవడం కుదరలేదు. అయితే, ఈ సారి భారీ బడ్జెట్‌తో, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రత్యేకించి హారర్ కామెడీ అంటే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాంటి జానర్‌లో మెగా హీరో చేయడం, దానికి తగిన స్కేల్‌లో సినిమా తెరకెక్కడం మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ఇక ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించిన తమన్, ఈ హారర్ కామెడీకి ఎనర్జీని తీసుకురావడానికి ప్రత్యేకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను అందించనున్నారని సమాచారం. ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. విజువల్‌గా హై స్టాండర్డ్స్ తో రూపొందబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించబోతుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. ఈ మూవీని ఒక పక్క కామెడీ, మరోపక్క అద్భుతమైన విజువల్స్‌తో రూపొందించేందుకు టీమ్ అన్ని చర్యలు తీసుకుంటోంది.

# గుజరాత్ సీఎంను కలిసిన మోహన్ బాబు, విష్ణు



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు, తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను కలిశారు. ఈ విషయాన్ని మోహన్ బాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సీఎంతో కలిసి దిగిన ఫొటోలను కూడా ఆయన పంచుకున్నారు.
మంచు విష్ణు, శరత్ కుమార్, నటుడు ముఖేశ్ రిషిలతో కలిసి ఆయన ఈరోజు ఉదయం గుజరాత్ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ కళాకారుడు రమేశ్ గొరిజాల వేసిన పెయింటింగ్‌ను బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మోహన్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. ఫొటోలను పంచుకున్న ఆయన ఎంతో ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు. "మంచు విష్ణు, శరత్ కుమార్, ముఖేశ్ రిషి, వినయ్ మహేశ్వరితో పాటు గౌరవనీయులైన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మాకు ఆయనను కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా విష్ణు ఆయనకి ప్రఖ్యాత తెలుగు కళాకారుడు రమేశ్ గొరిజాల పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చారు. గుజరాత్ రాష్ట్రాన్ని మరింత పురోగతివైపు నడిపిస్తున్న డైనమిక్ లీడర్‌గా ఆయన ఈ విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నా" అని మోహన్ బాబు ట్వీట్‌లో రాసుకొచ్చారు.